క్లుప్తంగా

గుడి నిర్మాణానికి విరాళం



విరాళాలు అందిస్తున్న దాతలు

గుడ్లూరు: స్థానిక నీలకంఠేశ్వరస్వామి దేవస్థానం నిర్మాణానికి ఇద్దరు దాతలు బుధవారం విరాళాలు అందించారు. గుడ్లూరుకు చెందిన కోర్సిపాటి రామచంద్రారెడ్డి రూ.50,116, గుడ్లూరుకు చెందిన కందుల చిన అంజయ్య రూ.50,000 కమిటీ సభ్యులకు అందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ధనూస్ గుప్తా

గుడ్లూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దనూస్ గుప్తా రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు ఎంపికైనట్లు గైడ్ టీచర్ కావులూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఇటీవల జిల్లాస్థాయిలో జరిగిన పోటీల్లో మొత్తం 13 ప్రాజెక్టులు ఎంపికైనట్లు పేర్కొన్నారు. అందులో ధనూస్ గుప్తా లిజనింగ్ త్రీ టీత్ అనే ప్రాజెక్టు 6వ స్థానం సాధించి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ విద్యార్థిని డిప్యూటీ డీఈఓ శ్రీనివాసరావు, సైన్స్ ఉపాధ్యాయులు సులోచన, మురళి , కేశవులు అభినందించారు.

లక్ష్మీనృసింహస్వామి ఆలయ నూతన కార్యవర్గం ఎంపిక



నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ సత్యన్నారాయణ

మర్రిపూడి: పృథులగిరి లక్ష్మీనృసింహస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ఎంపిక ఏకగ్రీవమైంది. పొదిలిలోని దేవదాయ శాఖ ఈఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో నూతన కమిటీని ఎంపిక చేసినట్లు ఈఓ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. లక్ష్మీనృసింహస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా కుప్పం కొల్లారావు రెండో పర్యాయం ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కమిటీ సభ్యులుగా దోర్నాల చిన్న నారాయణ, బోనుబోయిన సుశీల, కామూరి శివపార్వతి, బడారు రాధిక, కోవిలకుంట్ల సింహాంద్రి, పొదిలి వెంకటసుబ్బులు, నారాయణం ఆదిశేషాచార్యులును ఎంపిక చేశారు. అనంతరం నూతన కమిటీని సన్మానించారు. కందుకూరు ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ అనంత సత్యన్నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఎస్సై బాజిరెడ్డికి అవార్డు



ఎస్పీ నుంచి అవార్డు స్వీకరిస్తున్న ఎస్సై బాజిరెడ్డి

ఉలవపాడు: నేర పరిశోధనలో ఉత్తమ ప్రతిభ చూపిన ఉలవపాడు ఎస్సై బాజిరెడ్డికి అవార్డు, ప్రశంసాపత్రం అందించారు. బుధవారం జరిగిన నేరసమీక్షా సమావేశంలో ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆయనకు ప్రశంసాపత్రం అందించారు. అన్ని కేసుల ఛేదనలో మంచి ప్రతిభ చూపడంతో పాటు మండలంలో నేరాలు తగ్గించడంతో ఈ అవార్డు అందించినట్లు తెలిపారు.

ముగిసిన రోడ్డు భద్రత మాసోత్సవాలు



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ సుశీల

టంగుటూరు: టంగుటూరు టోల్ ప్లాజా వద్ద కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన 35వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు బుధవారంతో ముగిశాయని ప్రాజెక్ట్ హెడ్ కె.శివ కుమార్ తెలిపారు. జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ సుశీల, టంగుటూరు ఎస్సై నాగేశ్వరరావు, టీం లీడర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని రహదారి భద్రతపై సూచనలు, సలహాలు అందించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వహణ మేనేజర్ విజయ భాస్కర్, ఆపరేషన్ హెడ్ ఆనంద్ సింగ్, పీఆర్వో నరసింగరావు, ప్లాజా మేనేజర్లు చక్రవర్తి, సాంబయ్య నాగేశ్వరరావు, ఐటీ మేనేజర్లు వెంకట్, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

టంగుటూరు: ప్రజలు తపాలా శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌రెడ్డి కోరారు. బుధవారం స్థానిక బొమ్మల సెంటర్లో తపాలా శాఖ ఆధ్వర్యంలో తపాలా సేవలు గురించి అవగాహన సదస్సు, ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. తపాలా జీవిత బీమా, చిన్న మొత్తాల పొదుపు ఖాతాలు, ఇతర పాలసీల గురించి వివరించారు.

విద్యతో పాటు సంస్కారం నేర్పాలి

● ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి

ఉలవపాడు: ఉపాధ్యాయులు విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పాలని ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి అన్నారు. పెదపట్టపుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడారు. గతంలో ఉపాధ్యాయులు దండించేవారని, ఇప్పుడు కొట్టకుండానే విద్యను అందిస్తున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు మంచిగా బోధన అందించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్య పట్ల చాలా గొప్పనిర్ణయం తీసుకున్నారన్నారు. చదువు భారంగా ఉండకూడదని, విద్య ద్వారా సమాజంలో అందరూ ఎదుగుతారని గుర్తించి విద్యాభివృద్ధికి ఎన్నో పథకాలు పెట్టారన్నారు. అమ్మఒడి తో పాటు, పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. మత్స్యకార గ్రామంలో విద్యను ప్రోత్సహిస్తూ గతంలో 50 మందితో ప్రారంభమైన ఈ పాఠశాల ఇప్పుడు 450 మందితో ఉండడం ఆనందకరమన్నారు. తల్లితండ్రులు కూడా విద్యను ప్రోత్సహించాలని సూచించారు. 1989 నాటికి ఈ గ్రామంలో అక్షరాస్యత 18 శాతం ఉండగా ప్రస్తుతం 71 శాతం ఉన్నట్లు తెలిపారు. అందుకే ఉన్నతపాఠశాలలో జూనియర్ కళాశాలను కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను కూడా ప్రైవేట్‌కు దీటుగా తయారు చేసినట్లు తెలిపారు. పాఠశాలలో గ్రామస్తుల కోరిక మేరకు రూ.15 లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా చదివించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందచేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సర్పంచ్ ఆవులజయరామ్, మాజీ సర్పంచ్ జయరామ్, ప్రధానోపాధ్యాయులు సలీమ్‌బాషా, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి పాస్టర్ల సంఘం మద్దతు



పొన్నలూరులో మంత్రి సురేష్‌కు మద్దతు తెలుపుతున్న పాస్టర్లు

● మంత్రి సురేష్ గెలుపునకు కృషి చేస్తామని వాగ్దానం

పొన్నలూరు: రాష్ట్రంలోని క్రైస్తవుల అభివృద్ధికి కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి తమ మద్దతు తెలియజేస్తున్నట్లు కొండపి నియోజకవర్గ పాస్టర్ల సంఘం ప్రతినిధులు ఇండ్లా కోటేశ్వరరావు, మిడసల అశోక్ పేర్కొన్నారు. స్థానిక కవనెంట్ చర్చిలో బుధవారం పొన్నలూరు మండల పాస్టర్ల సమావేశం నిర్వహించి వైఎస్సార్ సీపీకి తమ మద్దతు తెల్పుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పాస్టర్ల సంఘ ప్రతినిధులు కోటేశ్వరరావు, అశోక్ మాట్లాడుతూ.. పాస్టర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అర్హత కలిగిన వారికి గౌరవ వేతనం మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. కొండపి నియోజకవర్గ సమన్వయ కర్తగా నియమితులైన మంత్రి సురేష్‌కు పాస్టర్ల సంఘం అండగా ఉంటుందని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి సురేష్ గెలుపునకు కృషి చేస్తామని తీర్మానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాజాల ఆదిరెడ్డి, పాస్టర్ల సంఘం అధ్యక్షుడు జాన్, పి.తిమోతి, స్టీవెన్‌పాల్, మోహన్, లాజర్, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలి



మాట్లాడుతున్న కమిషనర్ కే డానియల్ జోసఫ్

కనిగిరి రూరల్: విద్యార్థులు క్రమశిక్షణ, ఉన్నత లక్ష్యంతో ముందడుగు వేయాలని మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్ అన్నారు. స్థానిక ఏఎల్ఎన్ఎం ఎస్ వైష్ణవీ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థినులకు కమిషనర్ చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రామన విజయ వెంకటేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ నారబోయిన వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైభోగంగా నరసింహస్వామి కళ్యాణం



కళ్యాణోత్సవంలో యన్నాబత్తిన అరుణ తదితరులు

సింగరాయకొండ(మర్రిపూడి): పాతసింగరాయకొండలోని వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి సోమరాజుపల్లి పంచాయతీ ఎస్సీ కాలనీలో స్వామి వారి కళ్యాణోత్సవం కనుల పండుగగా జరిగింది. ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు, ఈఓ పి.కృష్ణవేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళ్యాణోత్సవంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ యన్నాబత్తిన అరుణ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా దంపతులు, సుదర్శి వెంకట్రావు, బొడ్డు మోహన్‌రావు దంపతులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఉదయగిరి లక్ష్మీ నరశింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ



కలికవాయి హైస్కూల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం



సరస్వతీ పూజ చేస్తున్న అర్చకులు, విద్యార్థులు



ఉలవపాడులో వసంత పంచమి పూజలు



పామూరులో సరస్వతీపూజ చేస్తున్న ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు



గుడ్లూరులో సరస్వతీదేవి ఊరేగింపు

మర్రిపూడి: వసంత పంచమి సందర్భంగా మర్రిపూడి మండలంలోని గార్లపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సింగరాయకొండ మండలం కలికివాయి హైస్కూల్లో బుధవారం సరస్వతీ దేవి పూజ ఘనంగా నిర్వహించారు. విద్యా కమిటీ చైర్మన్ చామల వేణుగోపాల్‌రెడ్డిని ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీరాం మురళీ, స్వర్ణశ్రీ, అమరేశ్వరి గౌస్‌బాషా, ఆలీ, కలికవాయి స్కూల్ హెచ్‌ఎం ఎన్.సురేంద్రకుమార్, లంకపోతు సీతామిరెడ్డి, బి.వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఉలవపాడు: మండలంలో వసంత పంచమి పూజలు నిర్వహించారు. స్థానిక సాయి ఒలింపియాడ్ స్కూల్‌లో సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా చిన్నారులతో అక్షరాభ్యాసం నిర్వహించారు. విద్యార్థులతో పలకలపై రుద్దించారు. కరస్పాండెంట్ వెంకటశేషమ్మ, ప్రిన్సిపల్ మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.


సీఎస్‌పురం(పామూరు): వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకట నరసయ్య, లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సరస్వతీ పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు సరస్వతీదేవి విగ్రహం, చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న 10వ తరగతి, ఇంటర్మీడియెట్ విద్యార్థులు పూజలో పుస్తకాలు, పెన్, ప్యాడ్‌లు ఉంచి పూజలు నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం నాగినేని తిరుపతయ్య మాట్లాడుతూ చదువులతల్లి ఆశీస్సులతో విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పీఎంసీ చ.ర్మన్ ఇరగతి మాధవరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలు

పామూరు: వసంతపంచమి సందర్భంగా స్థానిక సరస్వతీ శిశుమందిర్‌లో బుధవారం పాఠశాల చైర్మన్ డాక్టర్ కొట్టే వెంకటేశ్వర్లు, దరిశి సత్యనారాయణ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సరస్వతీమాత, విఘ్నేశ్వరుని చిత్రపటం వద్ద ప్రత్యేకపూజలు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.సురేష్‌రెడ్డి మాట్లాడుతూ సరస్వతీమాత జన్మదినం సందర్భంగా సరస్వతీ శిశుమందిర్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించడం మంచి సంప్రదాయమన్నారు. వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో పిల్లలకు పలకలు పంపిణీచేశారు. హెచ్‌ఎం చింతలపూడి సౌజన్య, మంచికంటి బుజ్జి, శేగు క్రిష్ణయ్య, బొంతల కోటేశ్వరి, గాదంశెట్టి సువర్ణలక్ష్మి, విశ్వనాథుని శ్రీలక్ష్మి, శ్రీరాం పద్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉలవపాడు: వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సరస్వతీ దేవి చిత్రపటాన్ని అలంకరించి పూజలు చేశారు. ఆర్యవైశ్య సత్రం దగ్గర ఉన్న శ్రీరామ మందిరంలో పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి ప్రధాన వీధుల్లో ఊరేగింపు సాగింది. నిర్వాహకులు గరటయ్య, సుధాకర్, చిన్న తో పాటు ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం



గ్రామస్తులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, రామన తిరుపతిరెడ్డి

వెలిగండ్ల: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలన్నదే మన లక్ష్యమని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని గుడిపాటిపల్లి, పి.నాగులవరం, జాళ్లపాలెం, ముసిలిపల్లి, పూలికుంట్ల, గన్నవరం, చెన్నంపల్లి, గండ్లోపల్లి గ్రామాల్లో జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం పర్యటించారు. గ్రామాల్లో ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కలిసి వైఎస్సార్ సీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్‌ను అత్యధిక మెజారీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, పీఏసీఎస్ చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పి.నాగేశ్వరరావు, వెలిగండ్ల సర్పంచ్ టి. సురేష్‌బాబు, నాయకులు టి.దేవసహాయం, వై నాగూర్‌యాదవ్, కటికల వెంకటరత్నం, యెలికె రమణయ్య, చెన్నకృష్ణ పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేద్దాం



సబ్ స్టేషన్ పనులు పరిశీలిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: పట్టణ ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్‌ను అందిచడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని పదో వార్డు అర్బన్ కాలనీలో నూతనంగా నిర్మాణంలో విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్ట్యా విద్యుత్ సమస్య తలెత్తకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానికనాయకులు రమేష్, మన్సూర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, కమిషనర్ కె.డానియల్ జోసఫ్ అన్నారు. స్థానిక కార్యాలయంలో బుధవారం మున్సిపల్ పాలకవర్గం, సిబ్బందిలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో తక్షణం చేపట్టాల్సిన సమస్యలపై ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని ఆదేశించారు. వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

కనిగిరి రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదల పాలిట వరమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 3వ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం రెండో విడతను బుధవారం ప్రారంభించారు. ప్రజా ఆరోగ్య రక్షణ ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్షా కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, స్థానిక కౌన్సిలర్ దేవరాజ్,శ్రీరాం సతీష్, ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీను, ఎస్ఎస్ రసూల్, మన్సూర్, వైద్యులు సృజన, ఫణి కుమార్, పాల్గొన్నారు.

పురుగు మందు తాగి యువకుడి ఆత్మహత్యాహత్నం

జరుగుమల్లి: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ యువకుడు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన జరుగుమల్లి పాలకేంద్రం వద్ద చోటుచేసుకుంది. మద్దిపాడు మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు పచ్చాకు కొట్టేందుకు కుటుంబంతో సహా కొండపి మండలం కట్టుబడివారి పాలెం వచ్చారు. మంగళవారం రాత్రి భార్యతో గొడవ నేపథ్యంలో మనస్థాపం చెంది పురుగుల మందు తాగాడు. రోడ్డు పక్కన విలవిల్లాడుతున్న ఆ యువకుడిని అదే మార్గంలో బైక్‌పై వెళ్తున్న మజ్నా, అవినాష్ అనే యువకులు గమనించి హుటాహుటిన జరుగుమల్లి పీహెచ్‌సీకి తరలించారు. డాక్టర్ కావ్యశ్రీ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం ఆ యువకుడి పరిస్థితి నిలకడగా ఉందని సమాచారం.

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం

ఉలవపాడు: మండలంలోని చాగల్లులో గురువారం ప్రభుత్వ భవనాలను ప్రారంభించనున్నట్లు సర్పంచ్ లతా చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు చాగల్లులో గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని కోరారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

వైఎస్సార్ సీపీలోకి ముస్లిం కుటుంబాలు

కనిగిరి రూరల్: ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే జరిగిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో టకారిపాలెం, దేవాంగ నగర్ కు టీడీపీ, ఇతర పార్టీలకు చెందిన ఎస్‌కే ఖాశిం, షాజాహన్, హుస్సేన్, పీరా, నన్నబుడా, మస్తాన్, హజరత్, వలి బాషా, ఇబ్రహీం, షబ్బీర్, రసూల్, నాగూర్‌లతో పాటు 15 కుటుంబాల ముస్లింలు బుధవారం రాత్రి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి కండువా వేసి దద్దాల నారాయణ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ శ్రీరాం సతీష్‌ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ దదాద్ల నారాయణ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు ఉప ముఖ్యమంత్రి, మంత్రులు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేనన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ అమలు పర్చిన నాల్గు శాతం రిజర్వేషన్లతో ఎందరో ముస్లిం, మైనార్టీలకు చెందిన పేద విద్యార్థులు ఉన్నత చదువులు, వివిధ రంగాల్లో ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ), మున్సిపల్ చైర్మన్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, షఫీ ఆజాద్, శ్రీరాం సతీష్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సర్పంచ్‌లు, ఇతర నేతలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేస్తున్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో రూ.11 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. సీఎస్ పురంకు చెందిన వేముల నర్సయ్యకు రూ.50వేలు, కనిగిరికి చెందిన మూలే పాపిరెడ్డికి రూ.1.80 లక్షలు, మూలె నాగేశ్వరమ్మకు రూ.90 వేలు, కనిగిరి చెందిన సుబ్బుకు రూ.55 వేలు, హెచ్‌ఎంపాడు చెందిన వెంకమ్మకు రూ.5 లక్షలు, వంగపాడుకు చెందిన రోహన్‌కు రూ.1.75 లక్షలు, పామూరుకు చెందిన వెంకట రామయ్యకు రూ.45 వేల చెక్కును డాక్టర్ దద్దాల నారాయణ చేతుల మీదుగా అందచేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, అత్యాల జఫన్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సూరసాని మోహన్‌రెడ్డి, మండాది కృష్ణారెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, చింతం శ్రీనివాసుల యాదవ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టా మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: గాయత్రి సమేత విశ్వకర్మ, గణపతి, విశ్వేశ్వర శివలింగం అన్న పూర్ణాదేవి, నందీశ్వర, నాగేంద్ర స్వామి, శిఖర కలశ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమ ఆహ్వాన పత్రికను స్థానిక పామూరు రోడ్డులోని విశ్వబ్రహ్మణ కాలనీలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మార్చి 23 నుంచి 25 వరకు జరిగే ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం విజయవంతంకు తన వంతు సహాయ సహకారాలు అందచేస్తానని చెప్పారు. తన వంతు విరాళంగా నారాయణ యాదవ్ రూ.50 వేలు, కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి రూ. 20 వేలు, కో ఆప్షన్ సభ్యుడు చింతం శ్రీనివాసుల యాదవ్ రూ.20 వేలు విరాళాన్ని ప్రకటించారు. తొలుత ప్రచారక కరపత్రాలను దద్దాల నారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ రాచపుడి మాణిక్యరావు, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాతరెడ్డి, శ్రీరాం సతీష్, కోఆప్షన్ సభ్యులు గూడూరి అబ్రహం లింకన్, చింతం శ్రీను, పెన్నా ఏడుకొండలు, ముద్దా బాబు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్‌ను శంకుస్థాపన

వెలిగండ్ల: జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని అందిస్తామని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. గుడిపాటి పల్లిలో 36 లక్షలతో నిర్మించనున్న పైపులైను పనులను శంకుస్థాపన చేశారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి, సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం, ఎంపీటీసీ పి.నాగ్వేరరావు, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.